ప్రజాశక్తి

గురువారం 13 జూన్ 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మంత్రులుగా మనోహర్, లోకేష్

గన్నవరం వద్ద కేసరపల్లి వేదికగా ప్రమాణస్వీకారం

సీనియర్ ఎమ్మెల్యేలకు తప్పని నిరాశ - పల్నాడు జిల్లాకు దక్కని అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నూతనంగా కొలువుదీరిన మంత్రి వర్గంలో జిల్లాకు చెందిన మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు స్థానం దక్కింది. తెనాలి నుంచి 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన నాదెండ్ల మనోహర్‌కు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్, స్పీకర్ పోస్టులు దక్కాయి. 2014లో తెనాలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో జనసేన లో చేరారు. 2019లో జనసేన నుంచిపోటీ చేసి ఓటమిని చవిచూశారు. 2024 తెనాలి నుంచి జనసేన ఎమ్మెల్యేగా భారీ ఆధిక్యతతో గెలిచారు. తొలిసారిగా ఆయన మంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ 2017లో ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి అయ్యారు. 2017నుంచి 2019 వరకు ఆయన ఐటి,పంచాయతీరాజ్ శాఖలను నిర్వహించారు. రాష్ట్రంలో ఐటి కంపెనీల ఏర్పాటుకు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఆళ్ల రామకృష్ణారెడ్డిపై స్వల్పఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019లో ఓడిపోయినా నిరంతరం ప్రజలకు

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నాదెండ్ల మనోహర్, నారా లోకేష్

అందుబాటులో ఉన్నారు. 2024లో ఎన్నికల్లో మంగళగిరి నుంచి 91 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2023లో యువగళం పాదయాత్ర ద్వారా 4వేల కిలో మీటర్ల పాదయాత్రతో ఆయన రాష్ట్ర నాయకుడిగా పేరొందారు. ముందుగా ఊహించినట్టే గుంటూరు జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం ఇవ్వగా పల్నాడు జిల్లాలో ఎవరికి ప్రాతినిధ్యం దక్కలేదు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కీలకమైన శాఖను కేటాయించనున్నట్టు తెలిసింది. అలాగే నాదెండ్ల మనోహర్‌కు కూడా కీలక శాఖ దక్కుతుందని భావిస్తున్నారు. అయితే శాఖల ప్రకటన గురువారం వెలువడుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి 17 మంది టిడిపి,జనసేన ఎమ్మెల్యేలు గెలుపొందగా ముగ్గురికి అవకాశం దక్కింది. జిల్లాలో టిడిపిలోని పలువురు సీనియర్ ఎమ్మెల్యేలుకూడా మంత్రి పదవిపై ఆశలు పెట్టుకోగా వారికి నిరాశ మిగిలింది. ప్రధానంగా ఆరుసార్లు గెలిచిన దూళిపాళ్ల నరేంద్ర (పొన్నూరు), కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), నాలుగు సార్లు గెలిచిన యరపతినేని శ్రీనివాసరావు,

2లో

బడి గంట మోగింది

- నేటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

నేటి నుండి పాఠశాలలు పునం:ప్రారంభం అవుతున్నాయి. కొత్త విద్యా సంవత్సరంలో కొత్త లక్ష్యాలతో విద్యార్థులకు బడికి సన్నద్ధం అవుతున్నారు. ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకూ ఇచ్చిన వేసవి సెలవులు ముగిశాయి. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం కావాల్సి ఉండగా నూతన సిఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భం గా స్కూళ్ల ప్రారంభ తేదీని 13వ తేదీకి వాయిదా వేసిన విషయం విదితమే. దీంతో నేటి నుండి పాఠశాలల ప్రారంభానికి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. హైస్కూల్స్‌లో ఉదయం 9 గంటగల నుండి సాయంత్రం 4 గంటల వరకూ, ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 నుండి సాయంత్రం 3.35 గంటల వరకూ తరగతులు నిర్వహిస్తారు. పాఠశాలలు తెరిచే నాటికి వాతావారణం కూడా చల్లబడటంతో వేసవి సెలవులు పొడిగించాల్సిన అవసరం లేకుండా షెడ్యూలు ప్రకారమే స్కూల్స్ ప్రారంభం అవుతున్నాయి. అయితే కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు మాత్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకే తరగతులు నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లాలో 1020 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో 99 వేల మందికిపైగా విద్యార్థులు విద్యను అభ్యసించారు. గత ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు ఇచ్చిన జెవికె కిట్లను ఈ ఏడాది ప్రభుత్వం మారినందున స్టూడెంట్ కిట్ల పేరుతో విద్యార్థులకు పంపిణీ చేయ నున్నారు. మండల కేంద్రాలకు వచ్చిన స్టూడెంట్ కిట్లను పాఠశాలలకు పంపిస్తున్నట్లు డిఇఒ శైలజ తెలిపారు. అలాగే పాఠ్యపుస్తకాలు దాదాపుగా వచ్చాయి. 10వ తరగతి ఫిజిక్స్,

2లో

నేటి నుండి విద్యా కానుక కిట్లు పంపిణీ

పల్నాడు జిల్లా డిఇఒ ఎం. వెంకటేశ్వర్లు

4లో

కూటమిలో ఉత్సాహం

భారీగా తరలివచ్చిన శ్రేణులు - ట్రాఫిక్ ఆంక్షలతో అవస్థలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు వద్ద బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. జిల్లాల్లోనూ కూటమి నేతలు, కార్యకర్తల్లో సందడి వాతావరణం నెలకొంది. విజయవాడ రామవరప్పాడు నుంచి హనుమాన్ జంక్షన్ వరకు జాతీయ రహదారి ప్రమాణ స్వీకార హోర్డింగులు, ఫ్లెక్సీలతో నిండి పోయింది. సభా

2లో

ప్రధాని నరేంద్రమోడీకి జ్ఞాపికను అందజేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

6లో

చిలకలూరిపేట మండలం కావూరు సెక్టార్ గంగన్న పాలెంలో అంగన్వాడీ కేంద్రానికి తాళం మీద తాళం వేసిన టిడిపి నాయకులు

అంగన్వాడీ కేంద్రానికి తాళం

అంగన్వాడీలపై టిడిపి రాజకీయ వేధింపులు తగవు : సిఐటియు

గంజాయి రహిత గుంటూరుగా మార్చండి

ఎస్‌పికి పెమ్మసాని సూచన

2లో

తుళ్లూరులో దీక్షా శిబిరం వద్ద రాజధాని రైతుల ఆనందం

సుదీర్ఘ ఉద్యమానికి తెర

- రాజధాని గ్రామాల్లో శిబిరాలను ఎత్తివేసిన రైతులు
- 1630 రోజుల పాటు కొనసాగిన నిరసనలు
- చంద్రబాబు సిఎం కావడంతో ఆందోళనల ముగింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి దీక్షా శిబిరాలకు రైతులు బుధవారం ముగింపు పలికారు. అమరావతినే ఏకైక రాజధానిగా ప్రకటించాలని కోరుతూ 2019 డిసెంబరు 18 నుంచి రైతులు ఉద్యమం చేపట్టారు. దాదాపు 1631 రోజులపాటు సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఈ ఉద్యమం ఎట్టకేలకు ముగిసింది. రాజధాని అమరావతి నిర్మాణానికి తుళ్లూరు మండలం ఉద్దండ్రాయునిపాలెం గ్రామంలో 2015 అక్టోబరు 22న ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. టిడిపి హయంలో రాజధాని నిర్మాణం వేగంగా జరిగింది. అయితే

రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు ఇంతవరకు దక్కలేదు. కాగితాల్లోనే ఈ ప్లాట్లు ఇచ్చినా అభివృద్ధి చేసి ప్లాట్లు

2లో

బడి గంట మోగింది

(మొదటి పేజీ తరువాయి)

7వ తరగతి హిందీ పాఠ్యపుస్తలు మాత్రం ఇంకా రాలేదని తెలిసింది. అదే విధంగా యూనిఫాం, షూస్ దాదాపుగా వచ్చాయని అధికారులు తెలిపారు. పాఠశాలలు తెరిచినప్పటి నుండి 90 రోజుల పాటు పాఠశాల సన్నద్ధత కార్యక్రమాల్లో భాగంగా విద్యాప్రవేశ్ పేరుతో రోజుకు రెండు గంటలు విద్యార్థులు చదవటం, రాయటంపై దృష్టి సారించనున్నారు. 13వ తేదీ నుండి 20వ తేదీ స్కూల్ ఎకో క్లబ్స్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు వివిధ కార్యక్రమాలు చేపట్టను న్నారు. కాగా నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో విద్యారంగంలో ఎలాంటి మార్పులు వస్తాయోనని ఉపాధ్యాయుల్లో చర్చ జరుగుతుంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యను అస్థవ్యస్థం చేసిన 117 జిఒ రద్దు చేసి, సరిపడా ఉపాధ్యాయులను ఇవ్వాలని, ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని సంఘాలు కోరుతున్నాయి. ప్రధానంగా ఈసారైనా ఉపాధ్యాయులను బోధనేతన పనుల నుండి దూరంగా ఉంచి, బోధనకే పరిమితం చేయాలని కోరుతున్నారు. గత ప్రభుత్వం 3, 4, 5 తరగతుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేయటం, 1,2 తరగతులకే ప్రాథమిక పాఠశాలలు పరిమితం కావటం వల్ల వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ బడికి దూరం అయ్యారు. ఆ విధానాన్ని ఉపసంహరించుకొని, 1-5 తరగతులతోనే ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే కొన్ని హైస్కూల్స్‌లో ఇంటర్ తరగతుల్ని ప్రారంభించినా రెండేళ్లలో తగిన ఉపాధ్యాయులు, మౌలిక వసతులు ఇవ్వలేదు. దీంతో వాటిపై నూతన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని చర్చ నడుస్తుంది.

మంత్రులుగా మనోహర్, లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

పత్తిపాటి పుల్లారావు, మూడు సార్లు గెలిచిన జి.వి. ఆంజనేయులు మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. వీరిలో ఎవరికి అవకాశం రాలేదు. దీంతో వీరు కొంత నిరుత్సాహానికి గురయ్యారు. ఈసారి కొత్త వారికి అవకాశం ఇచ్చినందున తమకు అవకాశం రాలేదని కొంత మంది సరిపెట్టుకున్నా ఒకే సామాజిక తరగతికి జిల్లాలో ఇద్దరికి అవకాశం ఇవ్వడం వల్ల తమకు స్థానం దక్కలేదని మరికొంత మంది సరిపెట్టుకున్నారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లాకు సంబంధించి మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబుకు కూడా అవకాశం ఉంటుందని ప్రచారం జరిగినా దళితుల కోటాలో ఆయనకుకూడా ఛాన్సు దక్కలేదు. ఆనంద్‌బాబుకు అవకాశం రాకపోతే తనకు అవకాశం రావచ్చునని భావించిన తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు కూడా అవకాశం రాలేదు. మంత్రి పదవి వస్తుందని బాగా ఆశలు పెట్టుకున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కొంత అసంతృప్తికి గురయినట్టు తెలిసింది. కాంగ్రెస్ హయంలో 14 ఏళ్లపాటు మంత్రిగా పనిచేసిన విశేష అనుభవం కల్గిన కన్నా లక్ష్మీనారాయణకు అవకాశం రాకపోవడం ఆయన అభిమానులను తీవ్ర నిరాశపర్చింది.

జాతీయ సాహస అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్ర ప్రభుత్వ, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ అఫైర్స్ ద్వారా ఇచ్చే 'లైఫ్ అచీవ్‌మెంట్స్ ఫర్ అడ్వంచర్ యాక్టివిటీస్ ఆన్ ల్యాండ్, సీ, ఎయిర్ నందు 2021, 2022, 2023 సంవత్సరాలలో విశేష కృషి చేసిన వారికి ఇచ్చే 'టెన్జింగ్ నార్గే జాతీయ సాహస అవార్డులు-2023కు దరఖాస్తు చేసుకోవాలని స్టెప్ సిఇఒ కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు http//awards.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే రెండు కాపీలు గుంటూరులోని స్టెప్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం 0863-2234176 నంబరులో సంప్రదించాలన్నారు.

వర్సిటీకి సెలవులు పొడిగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి, అనుబంధ కళాశాలలకు వేసవి సెలవులను పొడిగిస్తూ వర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వర్సిటీలోని కళాశాలలు, బాలబాలికల వసతిగృహాలను సిద్ధం చేస్తున్నారు. వాటి దృష్ట్యా ఈనెల 18 నుంచి కళాశాలలో ప్రారంభించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరణ ఉత్తర్వులు జారీ చేశారు.

గంజాయి రహిత గుంటూరుగా మార్చండి

ఎస్‌పికి పెమ్మసాని సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరును గంజాయి రహితంగామార్చాలని ఈమేరకు 100 రోజుల్లో గంజాయి అనే మాట గుంటూరు పార్లమెంట్ పరిధిలో వినపడకూడదు, కనపడకూడదని ఈమేరకు తగిన కార్యచరణ రూపొందించాలని గుంటూరు లోక్‌సభ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. ఈమేరకు బుధవారం రాత్రి ఆయన ఎస్‌పితో ఫోన్‌లో మాట్లాడారు. గుంటూరుతో సహా పార్లమెంట్ పరిధిలోని ఎన్నో ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు, కొనుగోళ్ళు పెరిగిపోయాయని, ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ గంజాయి వ్యవహారంపై సీరియస్ గా ఉన్నారని అన్నారు. తగిన చర్యలుతీసుకుంటామని ఎస్‌పి హామీ ఇచ్చారు.

యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి : కమిషనర్‌తో పెమ్మసాని

నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్పొరేషన్ సౌకర్యాలు కూడా మెరుగుపరచాలని గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరికి పెమ్మసాని సూచించారు. ఆమెతో కూడా ఆయన ఫోన్‌లో మాట్లాడారు. వర్షాకాలం రాకముందే మురుగు కాలువల్లో పూడికలు తొలగించాలని, రాబోవు వర్షాలకు అనుగుణంగా మురుగు కాలువల్లో పారుదల సవ్యంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలానికి ముందుగానే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, అలాగే వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడ నిలబడకూడదని పేర్కొన్నారు.

సకాలంలో పరీక్షలు పూర్తిచేయండి

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఆర్ కె డయాగ్నోస్టిక్స్ ఏం ఆర్ ఐ స్కాన్ యాజమాన్యం పేద రోగులకు అవసరమైన మంచినీరు , బెంచీలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. బుధవారం ఆసుపత్రి లోని ఏం ఆర్ ఐ స్కాన్ వద్ద రోగులు నేలపై కూర్చుని ఉండటాన్ని ఆయన గమనించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏం ఆర్ ఐ స్కాన్ కోసం రోజుకు వందల మంది పరీక్షల కోసం వస్తున్నారని చెప్పారు. రోగుల సహాయకులు బెంచీలు ఏర్పాటు చేయక పోవడం వల్ల నేలపై కూర్చోవడం బాధాకరంగా ఉందన్నారు. వెంటనే ఆ ప్రాంతం లో బెంచీలను ఏర్పాటు చేయడమే కాకుండా మంచి నీటి వసతి కూడా ఏర్పాటు చేయాలనీ అయన సూచించారు. ఈ విషయాన్నీ సంస్థ ప్రతినిధులకు చెప్పాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ స్కాన్ పరీక్షలు వంద చేస్తుండటం వల్ల ఒక్కొక్కసారి పరికరం మరమ్మతులకు గురవుతున్నదని ఆయన అన్నారు. ఒక్కొక్కసారి అర్ధరాత్రి సమయంలో ఏ ఆర్ ఐ కు రమ్మని చెప్పడం భావ్యం కాదని ఆయన అన్నారు. దానివల్ల రోగులు వారి సహాయకులు అనేక అవస్థలకు గురవుతున్నారని ఈ విషయాన్నీ అర్థం చేసుకుని తగు సమయాన్ని కేటాయించి పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో ఏం ఆర్ ఐ స్కాన్ సమీపం లో వధా నీరు కారిపోవడం వల్ల ఆ ప్రాంతమంతా చిత్తడి చిత్తడిగా మారిందని సిబ్బంది కష్టపడి వధా నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అయన గుర్తు చేశారు. ఏం ఆర్ ఐ స్కాన్ వద్ద రోగులు వారి సహాయకులు సహకరించాలని అయన కోరారు. దానివల్ల స్కాన్ లు ఎక్కువగా చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఏం ఆర్ ఐ స్కాన్ చేయించుకోవాలంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో నాలుగు వేల నుంచి ఎనిమిది వేల రూపాయలు తీసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ఈ ఆసుపత్రి లో ఏం ఆర్ ఐ స్కాన్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ఎవరు కూడా రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని అయన అన్నారు. అందుకోసం ఎవరు కూడా పోటీ పడి మేము ముందు అంటూ వెళ్ళితే తర్వాత ఎవరు ఉంటారని అయన ప్రశ్నించారు. ఈ విషయం లో ప్రతి ఒక్కరు సహకరిస్తే అందరికి ఉచితంగా పరీక్షలు చేస్తారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయన అన్నారు.

నేటి నుండి ఎంటిఎస్ ఉపాధ్యాయులు విధుల్లో చేరాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిఎస్‌సి 2008, 1998 మినియం టైమ్‌స్కేల్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారు గతంలో పనిచేస్తున్న పాఠశాలలోనే నేటి నుండి విధుల్లో చేరాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.

సుదీర్ఘ ఉద్యమానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించలేదు. సిఆర్‌డిఏ చట్టం ప్రకారం మొదటి మూడేళ్లలోనే రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి అభివృద్ధి ఆగిపోయింది. 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రైతులు సుదీర్ఘకాలం ఉద్యమం నిర్వహించారు. ఈ ఉద్యమంలో అనేక ంంది మహిళలు హింసకు గురయ్యారు. రెండుసార్లు పాదయాత్రలు చేశారు. ఉద్యమాన్ని ఢిల్లీ వీధుల వరకు తీసుకువెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని స్పష్టం చేశాయి. వైసిపి మాత్రం మూడు రాజధానుల నినాదం కొనసాగిస్తోంది. రైతుల ఉద్యమాన్ని భేఖాతరు చేస్తూ ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు వైసిపి తన మేనిఫెస్టోలో మూడు రాజధానుల అంశానికి ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మూడు రాజధానులకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చారు. టిడిపి ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. దీంతో రాజధాని గ్రామాల్లో మళ్లీ కదలిక వచ్చింది. అభివృద్ధి పనులను పునరుద్ధరించారు. సిఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వ హయంలో అమరావతిని పూర్వవైభవం వస్తుందన్న నమ్మకంతో దీక్షా శిబిరాలను తొలగిస్తున్నట్టు రైతు నాయకులు ప్రకటించారు. ఉద్యమంలో మొదటి నుంచి వెన్నుదన్నుగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీలకు, మీడియాకు రైతు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం మారడంతో రాజధాని గ్రామాల్లో మళ్లీ సందడి నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేవలం అసెంబ్లీ సమావేశాలకు, మంత్రి వర్గ సమావేశాలకు తప్ప మిగతా రోజుల్లో వెలగపూడి సచివాలయంకు వచ్చే వారు కాదు. వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చే వారు. చంద్రబాబు మళ్లీ సిఎం కావడంతో ఆయన నేరుగా సచివాలయంకు వచ్చి విధులు నిర్వహించనుండటంతో తిరిగి గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపందునకుంటాయని భావిస్తున్నారు.

కూటమిలో ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణం చిన్నదిగా ఉండటం, ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో పలు చోట్ల కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదితరులు హాజరవ్వడంతో సభా ప్రాంగణం వద్దకు వెళ్లే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేశారు. కోల్‌కతా - చెన్నై జాతీయ రహదారి 16పై ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్‌ప్లాజా నుంచి విజయవాడ రామవరప్పాడు రింగు సెంటర్ వరకు ప్రజా, సరుకు రవాణా వాహనాలను దారి మళ్లించారు. దీనికితోడు గన్నవరం, కేసరపల్లి పరిసర ప్రాంతాలను పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద, రామవరప్పాడు రింగు సెంటర్ వద్ద, కేసరపల్లి-కంకిపాడు రూట్లో ఉప్పులూరు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. పాసులులేని వాహనాలను నిలిపివేశారు. ఉత్తరాంధ్ర, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి తదితర జిల్లాల నుంచి వచ్చిన వాహనాలు పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద, రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు చెందిన వాహనాలు రామవరాప్పాడు వద్ద, కృష్ణా జిల్లా మచిలీపట్నం, అవనిగడ్డ, పెనమలూరు, పామర్రు నియోజకవర్గాల నుంచి వచ్చిన వాహనాలు ఉప్పులూరు వద్ద నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకే కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈనేపథ్యంలోనే కూటమి పార్టీల కార్యకర్తలు పొట్టిపాడు వద్ద పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బారికేడ్లను నెట్టుకుంటూ వాహనాలతో సభా ప్రాంగణానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇలా ముందుకు వచ్చిన వాహనాలను మరికొంత దూరం వెళ్లాక పోలీసులు నిలిపివేశారు. ద్విచక్ర వాహనాలను సైతం సభా ప్రాంగణానికి మూడు కిలో మీటర్ల దూరంలోనే నిలిపివేశారు. ఉదయం 8 గంటలకు సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ క్రమంలోనే రద్దీని చూసి కొందరు వెనుదిరిగారు. వీరంతా వాహన పార్కింగ్ ప్రాంతాల్లోనూ, సభా స్థలికి సమీపంలో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్కిన్లపైనే

సభకు వచ్చిన వారికి ఆహార పొట్లాలు అందిస్తున్న దృశ్యం

ప్రమాణ స్వీకారాన్ని తిలకించారు. సభా స్థలి వద్దకు వచ్చిన వారికి మంచినీరు, అల్పాహారం అందించారు. పార్కింగ్ ప్లేస్‌ల్లో ఉన్నవారు మాత్రం తాగునీటికి ఇబ్బంది పడ్డారు.

కిలో మీటర్ల మేర నడక : పాస్‌లు లేక వాహనాలను నిలిపివేయడంతో కూటమి పార్టీల కార్యకర్తలు కిలో మీటర్ల మేర నడిచి ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రాంగణం నిండిపోవడంతో ఎల్ఇడి స్క్రీన్లపైనే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించారు.

వివిఐపి గ్యాలరీల వద్ద తోపులాట : పొట్టిపాడు, రామవరప్పాడు రింగ్‌ల వద్ద వివిఐపి పాస్‌లున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. ట్రాపిక్‌కు క్రమబద్ధీకరించడానికి, వివిఐపిల వాహనాలను వేదిక వద్దకు పంపడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను ఉంచి సభా వేదిక వద్ద వివిఐపి, ట్రిబుల్ ఏ పాస్‌లు ఉన్న గ్యాలరీకి వెళ్లే సమయంలోనూ పాస్‌లు పరిశీలించడానికి అధికారులు గంటలు గంటలు సమయం తీసుకున్నారు. ఆయా గ్యాలరీలకు వెళ్లేటప్పుడు, సభ ముగిసి తిరిగి వచ్చేటప్పుడు ఆయా గ్యాలరీల వద్ద తోపులాట చోటుచేసుకుంది. తిరిగి వచ్చే సమయంలో వివిఐపి ట్రిబుల్ ఏ పాస్‌లున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ఇక్కడ వాహనాలు రోడ్డుపైకి రావడానికి గంటన్నరకుపైగా సమయం పట్టింది.

ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-క్రోసూరు

అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను వెంటనే ప్రారంభించేందుకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవి బాబు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం క్రోసూరు మండల కమిటీ సమావేశం స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షులు గంటెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో ఒక వారం, కౌంటింగ్ సందర్భంగా మరోవారం రోజులు ఉపాధి హామీ పనులకు అవాంతరాలు ఏర్పడ్డాయని అన్నారు. కౌంటింగ్ అయిపోయిన తర్వాత గ్రామాల్లో పనులు చేయించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రభుత్వం మారిన నేపథ్యంలో తాము విధుల్లో ఉంటామో లేదో అనే సందిగ్ధతతో పనులను ఆపేశారని అన్నారు. దీంతో, మండలంలోని ఎక్కువ గ్రామాల్లో ప్రస్తుతం ఉపాధి హామీ పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. దీనివల్ల ప్రజలకు ,గ్రామాలకు ఆర్థికంగా నష్టం చేకూరుతుందని, అందుకని వెంటనే గ్రామాల్లో ఉపాధి హామీ పనులను తిరిగి ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు నాలుగు వారాలుగా వేతనాలు రావాల్సి ఉందని, రావాల్సిన వేతనాలు కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 200 రోజులు పని దినాలు, వేతనం రూ.500 పెంచుకోవడానికి సంఘాన్ని బలపరుచుకోవాలని, అందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏపూరి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు జడ పేతురు, జెరిపోతు శంకర్ ,కత్తుల గోపికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి రవిబాబు

పిడుగుపాటుకు రైతు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా గుర జాల నియోజకవర్గం లోని మాచవరం మండ లం పిన్నెల్లి గ్రామంలో పొలం పనులు చేస్తుం డగా పిడుగు పడి రైతు మృతి చెందిన ఘటన బుధ వారం సాయంత్రం జరి గింది. మృతి చెందిన రైతును సంక్రాంతి రామ స్వామి (35)గా గుర్తిం చారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పాత కక్షల కారణంగా

ఒకరిపై కత్తితో దాడి

ప్రజాశక్తి- తెనాలి

పాత కక్షల నేపథ్యంలో వైసిపి నేతపై కత్తితో దాడి చేసిన ఘటన మంగళవారం పట్టణంలో జరిగింది. పట్టణ వన్ టౌన్ సిఐ దశరథ రామారావు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కాళిదాసు సత్యనారాయణ మంగళవారం ఉదయం బోస్ రోడ్డులోని హోటల్లో టిఫిన్ చేసి బయటకు వచ్చిన సమయంలో, పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్లా అతనిపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని స్థానికుల సహకారంతో క్షతగాత్రుడిని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉంటే క్షతగాత్రుడు సత్యనారాయణ, అతనిపై దాడి చేసిన షేక్ అబ్దుల్లా ఇరువురూ పాత మిత్రులు. గతంలో ఇరువురు టిడిపిలో కొనసాగగా, సత్యనారాయణ వైసీపీలోకి మారారు. పార్టీ మారిన దగ్గర నుండి రేషన్ డీలర్ గా ఉన్న అబ్దుల్లాను పలు రకాలుగా వేధించాడు. దీనిని దష్టిలో పెట్టుకునే సత్యనారాయణ పై అబ్దుల్లా దాడికి పాల్పడినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని క్షతగాత్రునికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించినట్లు సిఐ చెప్పారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టుకి హాజరు పరుస్తామన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణ

ఘటనపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే

దాడి ఘటనపై మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పందించారు. హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సత్యనారాయణను పరామర్శించారు. దాడికి కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి గెలిచిన తర్వాత పట్టణంలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కానీ అందుకు భిన్నంగా కూటమి గెలిచిన వెంటనే అల్లర్లు జరగడం బాధాకరమన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత స్థానిక శాసనసభ్యులపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

IN THE COURT OF HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISON), TENALI
E.P. No. 1/2023 in O.S. No. 231/2012

Between :
Jetty Venkata Ramana .... Decree Holder
And
Annam Chittemma (died) & another
... Judgment Debtor

To,
Ambati Ramana, W/o Achaiah, Aged 48 years, House Wife, R/o Nandivelugu Village, Tenali Mandal, Guntur District.

The Petitioner has filed the execution petition in the above matter. If you have got any objection. you may appear before this court on 28-6-2024 at 10-30 AM either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex-parte.

Date of Adjournment : 28-6-2024
(By Order of the HOn'ble Court)
Nannapaneni Madhava Rao,
Advocate for Decree Holder,
Cell No. 9493244873.

ఎపిఈసెట్‌లో జివిఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎపి ఈసెట్ ఫలితాల్లో జి.వి.ఆర్. విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు వచ్చాయని సంస్థ డైరక్టర్ తురకా వీరయ్య తెలిపారు. కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగం నుంచి జె.వెంకటేశ్వర్లు 132 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 66వ ర్యాంకును సాధించారని తెలి పారు. ఎం.దీప్తిక 218, సిహెచ్.సారిక 345, కె.రోహిణీ ప్రియం వద 381 ర్యాంకు, షేక్ వాసిష్మా 619, ఎం.లహరి 918, సిహెచ్ రాజశేఖర్ రెడ్డి 944 ర్యాంకులను సాధించారని తెలి పారు. కెమికల్ విభాగంలో తెలంగాణ లో ఈసెట్ రాష్ట్ర స్థాయిలో 51వ ర్యాంకు, ఎపిలో 206 ర్యాంకు సాధించినట్లు చెప్పారు. ఈసిఈ బ్రాంచి నుంచి ఎస్.వెంకట రమణ ఎపిలో 297 ర్యాంకు,.జి.రమ్యశ్రీ 744, షేక్ నాగూర్ భాషా, 916, జి.హరికృష్ణ 982, కె.భావన 1006 ర్యాంకులు,సివిల్ బ్రాంచి నుంచి ఎం.జయరాజ్ 975 ర్యాంకు, మెకానికల్ బ్రాంచి నుంచి సూర్య రోహిత్ 712 ర్యాంకులను సాధించినట్లు తెలిపారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 30,238
మిర్చి ఎగుమతి	: 30,471
మిర్చి నిల్వ	: 12,608

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 18,000
నెం.5	8,000 - 15,000
273	14,500 - 15,200
341	8,500 - 18,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 19,500
బడిగి	8,000 - 17,600
దేవనూరు డీలక్స్	8,000 -11,500
తాలుకాయలు	5,000 - 11,000
	ఎసి
334	11,000 - 17,000
నెం.5	8,000 - 8,000
341	11,800 - 17,500
4884	15,500 - 15,500
తేజ	8,500 - 19,500
బడిగి	11,000 - 17,500
తాలుకాయలు	5,000 -10,000

IN THE COURT OF HON'BLE 1st. ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
E.A. No. /2024 in E.P. No. 201/2023 in O.S. No. 558/2021

Between :
Gunturu Sai Babu
.... Petitioner / Decree Holder
AND
Divi Sithaiah Chowdary
.... Respondent / Judgment Debtor

To,
Divi Sithaiah Chowdary, S/o Ramaiah, a/a 50 years, Hindu, Bricks Broker, R/o D.No. 7-2, 1st Ward, Tippalakatta Village, Kollur Mandal, Guntur District.

The Petitioner has filed the execution petition in the above matter. If you have got any objection. you may appear before this court on 27-6-2024 at 10-30 AM either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex-parte.

Date of Adjournment : 27-6-2024
(By Order of the HOn'ble Court)
Nannapaneni Madhava Rao,
Advocate for Decree Holder,
Cell No. 9493244873.

BEFORE THE VII ASSISTANT CITY CIVIL COURT AT CHENNAI
O.S. No. 8164 OF 2022

KEYARAM DEVELOPERS &
KEYARAM HOTELS Pvt Ltd
Rep. by its Director K. Sandrasegaran
Chennai-600031.
.....Plaintiff

Versus

M/s. PVP Corporate Parks Pvt Ltd.,
Rep. by its Director V.R.Arasu,
and 12 others
.....Defendants

To,
Mrs.Zakirunnisa Begum, - 5th Defendant
W/o.Azizul Rahaman Khan,
D.No.4-20-45/A, 4th Line Siddartha Nagar, Guntur-522 007, Andhra Pradesh.

Please take notice that the above civil suit is posted on 24.07.2024 for your appearance before the Hon'ble VII Assistant City Civil Court, Chennai. Please also take notice that you are requested to appear before the said court on 24.07.2024 at 10.30 AM and state your objections if any, failing which the above matter will be heard and decided in your absence.

// By Order //
M/s. N. Manikandan
S. Vaitheeswari
D. Kalpana
S. Varun Ganesh Samiappa
Counsels for Plaintiff

TENALI MUNICIPALITY

E-procurement Short Tender Notice

E-procurement Short Tender Notice No.02/2024-25/ General fund Online tenders are hereby invited from the contractors/ contracting agencies for no.of Short tender Works :3 for Est Amount Rs.9.53 Lakhs. The tender document is available for download from Dt: 12-06-2024 (04.00 pm) onwards and last date for bid submission for short tender is on Dt:15-06-2024 (4.30pm) through Further details can be seen at 'e' procurement market Place i.e "www.apeprocurement.gov.in"

COMMISSIONER
TENALI MUNICIPALITY

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 22-06-2024వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.4-00 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై పారిశుధ్య సిబ్బంది పోస్టు 14 మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
2.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై శానిటరీ మేస్త్రి పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
3.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
4.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై లైబ్రేరియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
5.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
6.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
7.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00

(సం॥) జి.ప్రసాదరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అంగలకుదురు.

ట్రాఫిక్ జామ్.. బైక్‌పై వెళ్లిన పుల్లారావు

ప్రజాశక్తి -చిలకలూరిపేట

చంద్రబాబు ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా భారీ స్థాయిలో పోటెత్తిన జనంతో గన్నవరం హైవే పరిసరాలు బుధవారం స్తంభించాయి. కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మూడు పార్టీల శ్రేణులు తరలి రావడంతో జాతీయ రహదారిపై వాహనాలతో నిండిపోయింది. చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుగానే బయలు దేరినప్పటికీ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. వేదికకు 10 కిలోమీటర్ల దూరంలో చిక్కుకున్నారు. దీంతో, పుల్లారావు తన వాహనాన్ని వదిలి పెట్టి స్థానిక కార్యకర్తల సాయంతో బైక్‌పై సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే, ఆయన అక్కడికి వెళ్లేసరికే ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకార ఘట్టం ముగిసింది. వారికి శుభాకాంక్ష లు తెలిపిన పుల్లారావు వెనుదిరిగారు.

వినూత్నం.. అభిమానంతో ఉచిత టీ

ప్రజాశక్తి-వినుకొండ

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా ఓ అభిమాని తన అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నాడు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా పట్టణానికి చెందిన పల్నాడు రోడ్డు లోని సద్దాం టీ స్టాల్ యజమాని షేక్ సద్దాం వేకువ జాము నుండి తన టీ స్టాల్ వద్దకు వచ్చే వారికి ఉచితంగా టీ పంపిణీ చేశారు. ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని తన అభిమానాన్ని ప్రజలతో పంచుకునేందుకు బుధవారం ఉచితంగా టీ అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో గుమ్మడి వృద్ధాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ దస్తగిరి, యువ నాయకులు లింగయ్య యాదవ్, అంజి పాల్గొన్నారు.

సామాజిక సమతూకంతో మంత్రివర్గం

జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-వినుకొండ

అన్నివర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్రమంత్రివర్గ కూర్పు అద్భుతంగా కుదిరిందని వినుకొండ ఎమ్మెల్యేగా ఎన్నికైన జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమి మంత్రివర్గంలో ఏకంగా 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనంగా అభివర్ణించారు. నవ్యాంధ్రప్రదేశ్ మూడో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, క్యాబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునర్నిర్మాణ సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంచు కున్న ఈ జట్టు... రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

పాఠశాలల పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

- నేటి నుండి విద్యా కానుక కిట్లు పంపిణీ
- 100 శాతం బడిబయట పిల్లల్ని బడిలో చేర్పించడమే లక్ష్యం
- 'ప్రజాశక్తి' ఇంటర్వ్యూలో పల్నాడు జిల్లా డిఇఒ ఎం. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నేటి నుండి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. వేసవి సెలవులు ముగించుకొని నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి తీసు కున్న చర్యలు, అమలు చేసే ప్రణాళికల గురించి ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంట ర్వ్యూలో జిల్లా విద్యాశాఖాధి కారి ఎం. వెంకటేశ్వర్లు వివరించారు.

విద్యా సంవత్సరాన్ని ఎలా ప్రారంభిస్తున్నారు?

ఈ విద్యాసంవత్సరం పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దాం. పాఠశాలల్లో బాల బాలికలకు వేరు వేరుగా మరుగుదొడ్లు, విద్యుత్,ఫ్యాన్లు, శుద్ధి చేసిన త్రాగు నీరు అందించడంతో పాటు ఎటు వంటి సమస్యలు లేకుండా వేసవి సెలవుల్లోనే సర్వం సిద్ధం చేశాం.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు వారి తల్లిదండ్రులకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు?

జిల్లాలో ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ,ఇతర ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 1637 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1,54, 946 మంది విద్యనభ్యసిస్తుండగా 510 ప్రయివేటు, కార్పోరేట్ పాఠశాలల్లో 1,35, 366 మంది బాలబాలికలు విద్యనభ్య సిస్తున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో మొత్తం 2,94,990 మంది ఉండగా బాలురు 1,53, 722 మంది, 1,41,268 మంది బాలికలు ఉన్నారు. సమగ్ర శిక్ష ద్వారా బడిబయట పిల్లలు 250 మందికి పైగా గుర్తించామని బడి బయట పిల్లలు లేకుండా చూడాలని, అందుకు ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల్ని చేర్పించేలా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశాలిచ్చామన్నారు. సమగ్ర శిక్ష ద్వారా ఇప్పటికే ఆ పని జరుగుతోందని ఎవరూ బడిబయట ఉండకూడదనేది విద్యాశాఖ లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యాబోధనకు తీసుకుంటున్న చర్యలు, ప్రణాళికలు ?

విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠ్యాంశ బోధన జరిగేలా ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశాం. ఇప్పటికే నాడు-నేడు పనులు పూర్తి అయిన పాఠశాలలో డిజిటల్ బోధనతో పాటు బైజూస్ కం టెంట్ ప్రణాళికలను అమలు చేయ నున్నాం.

స్టూడెంట్స్ కిట్స్ ఎంతమందికి , ఏమేమి ఇస్తున్నారు?

> **పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్ప డంతో పాటు అన్ని వసతు లుం డేలా సర్వం సిద్ధం చేశాం. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని స్టూడెంట్ కిట్లను కూడా తొలిరోజు నుండే విద్యార్థులకు అందజేయ నున్నాం. బడి బయట పిల్లలు ఉండ కుండా అందరినీ పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేస్తున్నాం. ఉపాధ్యాయులంతా గురు వారం నుండే ఆయా పాఠశాలల్లో విధుల్లో చేరనున్నారని డిఇఒ ఎం. వెంకటేశ్వర్లు చెప్పారు.**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1,54946 మందికి స్టూడెంట్ కిట్లు ఇప్ప టికే మండల విద్యా వనరుల కేంద్రానికి సరఫరా చేశాం. ఆయా స్కూల్ లకు పం పిణీ చేయనున్న కిట్లలో బ్యాగ్ లు, సమ దుస్తులు, బెల్టులు, టెక్స్ట్, నోట్ పుస్తకాలు వంద శాతం వచ్చాయి. షఉ, డిక్షనరీ మరో వారం రోజులు లోగా అవి కూడా పూర్తి స్థాయిలో రానున్నాయి. కిట్లు సిద్ధం చేసి ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా పం పిణీ చేఇస్తాం.

నాడు-నేడు 2వ విడత పనులు ఎప్పటికి పూర్తవుతాయి?

జిల్లాలో 2వ విడత నాడు-నేడు పథకం కింద 896 పాఠశాలలో రూ 317 కోట్లతో చేపట్టిన అబివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇప్పటికే 80 శాతం పైగా పూర్తి చేయడం జరిగింది. దీనికి సంబంధించి మొత్తం రూ.170 కోట్ల నిధులు విడుదల కాగా రూ 155 కోట్ల చెల్లింపులు జరిగాయి. మరో రూ.15 కోట్ల నిధులు ప్రధానోపాధ్యాయులు,పేరెంట్ కమిటీ సంయుక్త ఖాతాలకు జమ అయి ఉన్నాయి. త్వరలో 100 శాతం పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఉపాధ్యాయుల కొరత ఉందా?

ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారు. నూతన ప్రభుత్వం బదిలీలు చేపట్టే అవకాశం ఉంది. ఏమైనా కొరత ఉంటే విద్యా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. జిల్లా లోని 1637 ప్రభుత్వ పాఠశాలలో 8107 మంది 510 ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలల్లో 4238 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

తల్లికి వందనం గురించి ఏమైనా వివరాలు?

దీనికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రక్రియ కొనసాగిస్తాం.

17 వరకు ఉదయం 11.30 గంటల వరకే ...

ప్రస్తుతం జిల్లాలో వడగాల్పుల దృష్ట్యా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలలను ఈ నెల 17 వరకు ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు పని చేస్తాయి.ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8.30 నుంచి 9 గంటల వరకు రాగిజావ, 11.30 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందజేసేలా ప్రధానోపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశాం.

ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల మండల విద్యావనరుల కేంద్రం నుండి బుధవారం మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యా శాఖాధికారులు వై.యేసుబాబు, డి.బ్రహ్మేశ్వరరావు లు మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు నేటి నుండి తిరిగిప్రారంభం కానున్నాయని, 2024-25 విద్యా సంవత్సరానికి గాను మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 4399 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదకూరపాడు

నేటి నుండి బడి గంట మోగనున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన వాటిని అందజేసేందుకు మండల విద్యాశాఖ సమాయత్తమైంది. మండలంలోని 41 పాఠశాలలున్నాయి. వాటిల్లో హైస్కూలు నాలుగు, యుపి స్కూల్ నాలుగు, ప్రాథమిక పాఠశాలలు 33 ఉన్నాయి. ఆ పాఠశాలలకు 2,554 పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము అందుబాటులో ఉంచారు. పాఠశాలలకు పంపిణీ బుధవారం నుండి ప్రారంభించారు. .జగనన్న విద్యా కానుక పేర పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు , నోటు పుస్తకాలు బ్యాగులు గడిచిన గడిచిన ఐదు సంవత్సరాల్లో పంపిణీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రములో టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో విద్యా కానుక కిట్లకు బదులుగా స్టూడెంట్ కిట్లుగా పేరు మార్చారు. స్కూల్ బ్యాగులపై గతంలో ఉండే జగన్మోహన్ రెడ్డి ఫోటో కూడా తీసివేశారు. ఈ కిట్లలో ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ అధికార సమక్షంలో పార్టీ పుస్తకాలు నోట్

పుస్తకాలు ఉంచి స్కూల్లో వారీగా కేటాయించి పంపిణీ చేశారు. స్కూల్ అన్నింటికీ బెల్టులు, షఉలు కూడా రానున్నాయి. మండలంలో మొత్తం 2,554 మంది విద్యార్థులు ఉన్నారు. వారందరికీ అందుబాటులో ఉంచారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేపట్టామని పెద కూరపాడు మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్ రావు, సత్యనారాయణ తెలిపారు. 7, 9 తరగతుల విద్యార్థులకు మాత్రం టెక్స్ట్ పుస్తకాలు రావాలని, షూస్ ఇంకా అందాల్సి

ఉందని చెప్పారు. అవి కూడా రెండు మూడు రోజుల్లో రావచ్చని అన్నారు. నేరుగా మండల విద్యాశాఖ కేంద్రం నుండి మండలం లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరి పట్టణములోనే కాక మండల పరిధిలో కూడా కలుపుకుని ప్రభుత్వ, ప్రయివేట్ బడులు సుమారు 25 నుంచి 35 వరకు ఉన్నాయి. అన్ని తరగతుల విద్యార్థులను కలుపుకుని మొ త్తం 16 వేల మంది నుంచి 18 వేల మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట, నాదెండ్ల మండల విద్యాశాఖాధికారి కె.లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు అందిం చాల్సిన స్టూడెంట్ కిట్స్, నోట్ పుస్తకా లు, టెక్స్ పుస్తకాలను,వర్క్ బుక్స్ బ్యాగ్స్ అన్ని పంపిణీకి సిద్దం చేసిన్నట్లు తెలిపారు..

నిబంధనల ప్రకారమే నిర్మాణ అనుమతులు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం నుండి భవన నిర్మాణ అనుమతుల జాప్యంపై నరేడ్కో, క్రెడాయ్, లైసెన్స్డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు చేసిన ఆరోపణలను నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా ఖండించారు. నిర్మాణదారులు ఎల్‌టిపిల ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటారని, జిఒ 119 నిబంధనలకు లోబడి అనుమతులు ఇస్తామన్నారు. 2022 నుండి ఇప్పటి వరకూ 4,403 దరఖాస్తులు రాగా 3,534 అనుమతులు ఇచ్చామని, మిగిలిన వివిధ దశలలో ఉన్నాయన్నారు. 469 ఓసి కోసం దరఖాస్తు చేయగా, 386 మంజూరు చేశామని, పోస్ట్ వెరిఫికేషన్‌లో 20, షార్ట్ ఫాల్ గానీ, ఎండార్స్మెంట్‌కు స్పందించనవి 64 పెండింగ్‌లో ఉన్నాయన్నారు.500 గజాలు మించిన నిర్మాణాల అనుమతులు మాత్రమే కమిషనర్ ఆమోదం కోసం వస్తాయని, ఆ విధంగా 2022 నుండి 317 దరఖాస్తులు రాగా, వాటిలో 221 అనుమతులు ఇచ్చామని, 23 వెరిఫికేషన్‌లో ఉన్నాయని, 73 షార్ట్‌ఫాల్‌లో స్పందించక పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అదే విధంగా 500 గజాలకు మించిన ఓసి అనుమతులకు 168 దరఖాస్తులు రాగా, 130 అనుమతులు ఇచ్చామని, ఒకటి వెరిఫికేషన్‌లో, 37 షార్ట్‌ఫాల్‌లో స్పందించక పెండింగ్‌లో ఉన్నాయన్నారు. లేఅవుట్ అనుమతులకు 13 మంది దరఖాస్తు చేసుకోగా 9 ఆమోదించామని, 4 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అనుమతులు తీసుకున్న 3 ఏళ్లలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) కి దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని, కానీ క్షేత్ర స్థాయి పర్యటనల్లో షుమారు 12 ఏళ్ల క్రితం అనుమతి తీసుకున్న భవనాలకు కూడా ఇప్పుడు ఓసిల కోసం దరఖాస్తు చేయడం గమనించామన్నారు. అలాగే ఓసి జారీకి ముందే కొన్ని ప్లాట్లలో నిబంధనలకు విరుద్దంగా నివాసం ఉంటున్నారని గుర్తించామన్నారు. ఎల్‌టిపిలు జిఎంసికి బిల్డర్లకు అనుసంధానంగా వ్యవహరించాలని, దరఖాస్తు చేసే సమయంలోనే నిబంధనల ప్రకారం అన్ని డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలన్నారు. కాని కొందరు ఎల్‌టిపిలు అసంపూర్తిగా అప్‌లోడ్ చేయడం వలన, దస్తావేజుల్లో ఉన్న సర్వే నంబర్లకు, టౌన్ సర్వేయర్ నివేదికల్లో ఉన్న సర్వే నంబర్లకు, భూ స్థితి, కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు ఉండుట వలన ప్లాన్ అనుమతులు నిరాకరించడం జరిగిందన్నారు. భవన నిర్మాణ అనుమతులకు చెల్లించాల్సిన ఫీజులు, షార్ట్‌ఫాల్‌లో నిర్దేశించిన డాక్యుమెంట్స్‌ను పొందు పరచడంలో జాప్యం వలన ఓసిలు ఆలస్యం అవుతున్నాయన్నారు. టిడిఆర్ బాండ్లు వివాదంలో ఉన్నందున, వాటి వినియోగంతో నిర్మాణ అనుమతులు పొందిన నిర్మాణాలకు, ఇతర అనేక నిబంధనల అతిక్రమణ వల్ల ఓసిల మంజూరు ప్రస్తుతానికి నిలిపివేయడం జరిగిందన్నారు. నిబంధనల మేరకే ఓసి అనుమతులు ఇవ్వటం జరుగుతుందని, ఆయా సంఘాల ప్రతినిధులు ఆరోపించిన విధంగా అధికారుల అవినీతికి లిఖితపూర్వకంగా ఆధారాలను అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రత్యక్షప్రసారం వీక్షించిన ప్రజలు

ఎన్‌టిఆర్ స్టేడియంలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-గుంటూరు

గన్నవరం మండలం, కేసరపల్లి ఐటి పార్క్ సమీపంలో బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రి వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున వీక్షించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎన్టిఆర్ స్టేడియం, బందావన్ గార్డెన్, గుజ్జనగుండ్ల సెంటర్, మిర్చి యార్డు , కౌన్సిల్ హాల్ , గుంటూరు నగరపాలక సంస్థ, అమరావతి రోడ్ , ఎన్‌టీఆర్ సర్కిల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురు , ఆంజనేయ స్వామి గుడి దగ్గర , పాత గుంటూరు , బారా ఇమామ్ పంజా సెంటర్ , తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం , హిమని సెంటర్, కన్యకా పరమేశ్వరి గుడి, ఏటుకూరు రోడ్ , నాజ్ సెంటర్ , మాయ బజార్ సెంటర్ , ఓంకారం గుడి , డొంక రోడ్డులో ఏర్పాటు చేసిన స్క్రీన్ల వద్ద ప్రజలు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అలాగే జిల్లాలోని వివిధ నియోజకర్గాల్లో ప్రధాన కూడళ్లలో స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక మేజార్టీతో గెలుపొంది నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులుగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవాడ దుర్గారావు, గాజులు శ్రీనివాసరావు, గుంటి నాగరాజు,ఆకురాతి నాగేంద్ర, జొన్నాదుల బాలకృష్ణ, మన్నవ అశోక్, కొప్పుల మధుబాబు, వెలగపాటి విలియం, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు చోట్ల బిగ్ స్క్రీన్లు ఏర్పాటుచేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు తిలకించారు.

జోడు పదవులతో ఆంధ్రాప్యారిస్‌కు దక్కిన అరుదైన గౌరవం

రాష్ట్ర మంత్రిగా మనోహర్ ప్రమాణస్వీకారం - కేంద్ర సహాయ మంత్రిగా డాక్టర్ పెమ్మసాని

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రాప్యారిస్‌కు అరుదైన గౌరవం లభించింది. తెనాలి ప్రాంతానికే చెందిన ఎమ్మెల్యే, ఎంపిలు రాష్ట్ర, కేంద్ర మంత్రి వర్గంలో చోటు దర్కించుకున్నారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన నాదెండ్ల మనోహర్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే, ఇదే నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొంది కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం విశేషం.

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే మొదటి నుంచి తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తెలుగుదేశం అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ నుంచి నాదెండ్ల మనోహర్ పోటీ పడ్డారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడిన నేపథ్యంలో జనసేన పార్టీలో అగ్రనేతగా ఉన్న మనోహర్‌కే తెనాలి సీటు దక్కింది. గతంలో 2004, 2009లో వరుసగా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఆయనకు నియోజకవర్గంలో మంచి పట్టుంది. దీనికి తోడు కూటమి ఒప్పందంలో భాగంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహకారం, అలాగే గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా కూటమి నుంచి బుర్రిపాలెంకు చెందిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పోటీచేయటం మనోహర్‌కు కలిసివచ్చింది. దీంతో ఆయన గెలుపు నల్లేరుమీద నడకే అయ్యింది. దీంతో ముందుగా ఊహించిన విదంగానే ఆయనకు మంత్రివర్గంలోనూ స్థానం దక్కటం తెనాలి అభివృద్ధికి మరింత దోహదపడు తుందనటంలో ఏమాత్రం సందేహం లేదని టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయాలకు కొత్తైనా కేంద్ర మంత్రిగా...

పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపిగా గెలుపొందటం, కేంద్ర మంత్రి వర్గంలో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం అంతా ఒక దాని వెంట ఒకటి జరిగిపోయాయి. ఆయన తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బుర్రిపాలెం వాస్తవ్యులు కావటం మరో విశేషం. వాస్తవానికి ఆయన కుటుంబానికి రాజకీయ నేపద్యం ఉన్నా, ఆయన మాత్రం రాజకీయాలకు కొత్తే. డాక్టర్‌గా అమెరికాలో స్థిరపడిన ఆయన సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన అవకాశాన్ని నూటికి నూరు శాతం సద్వినియోగం చేసుకున్నారు. కూటమి నుంచి గుంటూరు ఎంపిగా అధికారికంగా ప్రకటించిన వెంటనే ఆయన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో పర్యటించారు. తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ, పత్తిపాడు, గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్ నియోజవర్గాల్లో కూటమి పార్టీనాయకులతో జత కట్టి ప్రచారంలో సమయం వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తనతో పాటు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి కూడా ఆయన ఎంతో చొరవ చూపారు. అంతే కాకుండా 3,44,695 ఓట్ల భారీ మెజారిటీతో చంద్రశేఖర్ గెలవటం విశేషం. ఎన్నికల్లో పోటీకి సిద్ధపడిన నాటి నుంచి ఆయన చూపిన తెగువకు మెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనను కేంద్ర మంత్రివర్గంలోకి సిఫారసు చేశారు. దీంతో తొలిసారిగా ఎంపిగా గెలిచినా ఆయనకు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం లభించింది. విద్యాధికుడు, వైద్యులైన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం లభించటం తెనాలి ప్రాంతానికి దక్కిన గౌరవంగానే భావిస్తున్నారు. ఏది ఏమైనా తెనాలి ఎమ్మెల్యే, తెనాలి ప్రాంతానికే చెందిన గుంటూరు ఎంపి ఇరువురికీ రాష్ట్ర, కేంద్ర మంత్రి వర్గంలో స్థానం లభించటంతో ఈ ప్రాంతంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతందని ప్రజలు భావిస్తున్నారు.

జూన్ 9వ తేదీన కేంద్ర సహాయ మంత్రిగా ఢిల్లీలో ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పెమ్మసాని

కృష్ణా జిల్లా గన్నవరం మండలం , కేసరపల్లిలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాదెండ్ల

దళితుల సమస్యలను పరిష్కరించాలి

చిరగ్ పాశ్వాన్‌కు కారుమంచి రామారావు వినతి

ప్రజాశక్తి మంగళగిరి

దేశంలో, ఇటు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయని ఈ సంఘటనలపై పార్లమెంట్‌లో చర్చించి కఠినమైన చట్టాలను తీసుకురావాలని కారుమంచి రామారావు కేంద్రమంత్రి చిరగ్ పాశ్వాన్ కోరారు. ఈ మేరకు చంద్రబాబు ప్రమాణస్వీకారానికి వచ్చిన ఆయనకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. చిరగ్ పాశ్వాన్ తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ లాగా దళితుల సమస్యలపై అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిరగ్ పాశ్వాన్ మాట్లాడుతు దళితులు, పేదల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, పార్లమెంట్‌లో కూడా కఠినమైన చట్టాలు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. మంగళగిరిలోని లోక్ జనశక్తి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా కారుమంచి రామారావు వినతి పత్రాన్ని అందించారు.

ర్యాంకులు తెలియక అయోమయం

ప్రజాశక్తి మంగళగిరి



ర్యాంకులు లేకుండా ఉన్న డిస్‌ప్లే

ప్రభుత్వం ఈనెల 11వ తారీకు విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలు విద్యార్థులకు అయోమయాన్ని గురి చేసాయి. మంగళగిరిలో ఎంసెట్ రాసిన కొంతమంది విద్యార్థులు తమ ఫలితాన్ని చూసుకునే ప్రయత్నంలో ఎంసెట్లో వచ్చిన మార్కులు డిస్‌ప్లే అయ్యి, తమ ర్యాంకు డిస్‌ప్లే కాకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ విద్యార్థులకు వచ్చినటువంటి ర్యాంకును తెలియ చేయాలని ఎంసెట్ విద్యార్థులు కోరుతున్నారు.

కేక్ కట్ చేస్తున్న పూర్ణచంద్, మురళీకృష్ణ తదితరులు

తెనాలిలో టిడిపి కూటమి సంబరాలు

ప్రజాశక్తి తెనాలి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి వర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో కూటమి పార్టీల నాయకులు సందడి చేశారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ర సారథ్యంలో ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల ఈగల్ రెస్టారెంట్ వద్ద కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచారు. ప్రమాణ స్వీకారోత్సవం పూర్తి కాగానే పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మంత్రులుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ తదితరులు ప్రమాణ స్వీకారం చేయడం ఆనందమన్నారు. సీఎంతో పాటు మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి ముందే అమరావతి లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రజాహితమైన పాలన కూటమి ప్రభుత్వం అందించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకుమాను ఉపేంద్ర, ఈదర శ్రీనివాసరావు, పావులూరి రాంబాబు, చాట్రగడ్డ ఆంజనేయులు, యర్రగుంట్ల మహేష్, కాకుమాను నరేంద్ర, ఆలపాటి కిరణ్, మేడూరి భాస్కర్, తిరుమల శెట్టి సత్యనారాయణ, గుమ్మడి ప్రసాద్, గిరి పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 3వ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నరసరావుపేట నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్వహించారు. నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాల్‌లో ప్రత్యక్ష ప్రసా కలెక్టర్ శ్రీ కేష్ బి లత్కర్, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వివిధ శాఖ అధికారులు వీక్షించారు.

బాణసంచా కాలుస్తున్న టిడిపి, జనసేన శ్రేణులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలంలోని యర్రబాలెంలో టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి తమ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాలుస్తూ నినాదాలు చేస్తూ సందడి చేశారు . సుమారు గంట సేపు బాణసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో యర్రబాలెం గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు .

మాచర్లలో బాణసంచా కాలుస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. టిడిపి సీనియర్ నేత మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, మద్దిగపు రాజారెడ్డి వారి అనుచరులు వార్డులో బాణసంచా కాల్చిన అనంతరం స్వీట్స్ పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. టిడిపి ఎస్‌సి సెల్ నాయుకుడు పేరువాల పుల్లారావు ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వార్డు వార్డులో ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు సన్మానం

ప్రజాశక్తి - నరసరావుపేట

మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ విద్యుత్ శాఖలోని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ జి – 445 నాయకులు రాష్ర మంత్రిగా పదవీ ప్రమాణం చేసిన సత్య కుమార్ యాదవ్‌ను సత్కరించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రామ్‌గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అనుబంధ సంస్థ బిఎంఎస్ లాంటి కార్మిక సంఘాలు బలోపేతం చేయడానికి సత్య కుమార్ యాదవ్ సహకారం అందిస్తామని చెప్పారని అన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

- బడి బయటి పిల్లలందరూ బాల కార్మికులే
- జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుండి శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వ హించారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని నినా దాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని జెండా ఊపి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 100 శాతం బాల కార్మికులు లేకుండా చేయా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవ్యతిరేకమని స్పష్టం చేశారు. పిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం ఆర్థికంగా హక్కు అని నినదిస్తూ ర్యాలీ కొనసాగింది. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని ఇటు ప్రభుత్వాలు , ఎన్.జి.ఓ లు ప్రజలలో అవ గాహన కల్పిస్తున్నా, కొందరు బాలలు చదు వుకు దూరమై షాపు లలో, వెల్డింగ్ షాపు లలో, వ్యవసాయ పనులలో, పశువుల కాపరులుగా, క్వారీలలో రకరకాల పనులు చేస్తూ చదు వుకు దూరం అవుతున్నాం న్నారు. బాలకార్మి కులను ప్రజలెవ్వరూ ప్రోత్సహించవద్దని చెప్పారు. బాల కార్మికులను గుర్తిస్తే 1098, 112 మరియు 100 నంబర్లకు సమాచారం ఇచ్చి బాలలను రక్షించి, దేశ ప్రగతికి దోహద పడాలన్నారు .కార్యక్రమంలో జిల్లా

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి సంబంధిత యాజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదే శించారు. నేటి బాలలే రేపటి పౌరులని బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు, బాల్య వివాహాలను, భ్రూణ హత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బయట పిల్లలందరూ బాల కార్మికులే విద్య బాలల రెవిన్యూ అధికారి కె.వినాయకం, జిల్లా బాలల పరిరక్షణా విభాగం సిబ్బంది డి.శౌరిరాజు, వై ప్రశాంత్ కుమార్, కష్ణారెడ్డి ప్రశాంతి, కె. శ్రీనివాసరావు, భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ నుండి ఎం. కృష్ణయ్య, పమ్మి వెంకటరెడ్డి, విద్యార్థులు, ఎన్.సి.సి షేక్ ఫాతిమా, ఎన్.సి.సి ఆఫీసర్ 23, ఏ- బెటాలియన్, చీరాల), శకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ పార్వతి, వ్యాయామ ఉపాధ్యాయులురాలు జి. ఝాన్సీ రాణి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమేనా?

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాల కార్మిక దినోత్సవం పేరిట ర్యాలీలు చేస్తున్న అధికారులు క్షేత్ర స్థాయిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లనకు చేపడుతున్న చర్యలు తూతూ మంత్రంగానే సాగుతున్నాయని చెప్పాలి. దీనికి నిదర్శనమే పురపాలక సం ఘం ఆధ్వర్యంలో గుంటూరు నుండి పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు మురుగు కాల్వలో పూడిక తీత పనులకు వచ్చిన ఒప్పంద కార్మికులలో 13 ఏళ్ల విద్యార్థి ఉండడం. నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని మరిచి అపురూపమైన బాల్యాన్ని అనుభవించాల్సిన

మురుగు కాల్వలో పూడికతీత పనులు చేస్తున్న 8 వ తరగతి విద్యార్థి

చిన్నారులు.. చిన్నవయసులోనే విద్యకు ఆటపాటలకు దూరం చేసి శ్రామికులుగా మార్చడమే సమాజంలో గల కొన్ని సాంఘిక ఆర్థిక కారణాల వల్ల నేటికి ఎంతో మంది బాలలు తమ భవిష్యత్తును అంధకారంలో వెల్లదీస్తూ బాల కార్మికులుగా మగ్గుతున్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు స్వాతంత్రానికి పూర్వం నుంచి కూడా ఎన్నో చట్టాలు చేసినప్పటికీ ఇంకా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపకపోవడం శోచనీయం.

అంగన్వాడీ కేంద్రానికి తాళం

- అంగన్వాడీలపై టిడిపి రాజకీయ వేధింపులు ఆపాలి : సిఐటియు
- గంగన్న పాలెంలోని అంగన్వాడీ సెంటర్‌కు వేసిన తాళానికి మరో తాళం
- అంగన్వాడీ టీచర్‌ను ఆగిపొమ్మన్న టిడిపి నాయకులు
- సూపర్‌వైజర్, సిడిపిఒ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యం

ఉన్నతాళానికి మరో తాళం వేసిన గంగన్న పాలెంలోని అంగన్వాడీ సెంటర్ చిత్రం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నూతనంగా తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పుడే అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు మొదలయ్యాయని, వాటిని వెంటనే ఆపాలని సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పండరీపురంలోని సిఐటియు కార్యాలయంలోబుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో కావూరు సెక్టార్ పరిధిలోని గంగన్న పాలెంలో ఓ.సి.సెంటర్ అంగన్వాడీ టీచర్ యలగాల. శివ నాగేంద్రంను స్థానిక టిడిపి నాయకులు ఆమెను ఆగి పొమ్మనడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

అంతేకాకుండా, అక్కడి సెంటర్‌కు వేసి ఉన్న తాళానికి మరో తాళాన్ని 10వ తేదీ సాయంత్రం వేయడంపై ఆయన విమర్శలు చేశారు. ఈ విషయాన్ని సూపర్‌వైజర్ దృష్టికి, సిడిపిఒ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆమె తెలిపిందని చెప్పారు. ఈ అదనపు తాళాన్ని వెంటనే తీసివేయాలని ఆమె విధులకు ఎలాంటి ఆటంకం కల్గకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సిడిపిఒ,సంభధిత అధికారులు,స్థానిక శాసన సభ్యులు తక్షణమే కలుగ చేసుకోవాలన్నారు. అక్కడి పిల్లలను ఎలాంటి అసౌకర్యానికి గురిచేయొద్దని,ప్రభు త్వాలు మారినప్పుడల్లా అంగన్వాడీలు,ఆశాలపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పల్నాడు జిల్లా సిఐటియు కార్యదర్శి ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబునాయుడుకి జెడ్పీ చైర్‌పర్సన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన పవన్‌కళ్యాణ్‌కు, నారా లోకేష్‌కు, నాదెండ్ల మనోహర్‌కు, కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పెమ్మసాని చంద్ర శేఖర్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు.

వర్సిటీ వద్ద బాణసంచా పేల్చి సంబరాలు

ప్రజాశక్తి- ఎఎన్‌యు

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలోని టిఎన్‌టీయుసి, టిఎన్‌ఎస్‌ఎఫ్ సంఘాలు బాణాసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. ముందుగా డైక్ మన్ ఆడిటోరియంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థి ఉద్యోగ సంఘ నాయకులు వర్సిటీ ముఖద్వారం వద్దకు వచ్చి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆచార్య వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందుచూపు గల నాయకుడిగా చంద్రబాబుకు గొప్ప పేరు ఉందని, దానిని నిజం చేస్తూ ప్రపంచం గర్వించేలా ఆంధ్ర ప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని నిర్మిస్తారని పేర్కొన్నారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే క్రమంలో నూతన ప్రణాళికలు తీసుకొస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పన, వంటివి పూర్తి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు డాక్టర్ వెంకట రమణ, టీ ఎన్ టి యు సి అధ్యక్షుడు వి. విష్ణు ప్రసాద్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎన్ . కోటేశ్వర రావు, ఎల్ రాంబాబు, ఎన్ కోటేశ్వరరావు, ఎన్. సాంబయ్య, ఆర్. ఆనంద్, కనకరాజు, ఏ. గోపి కే అభిషేక్, ఎన్. శ్రీనివాసరావు, ఎన్ నాగేశ్వర రావు, వి. వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీ వద్ద భారీ కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద టిడిపి విద్యార్థి, ఉద్యోగ సంఘాల సంబరాలు

జిజిహెచ్‌లో ట్రామా ఐసియు వార్డు మార్పు

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో ట్రామా ఐ సి యు ను సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డు గా మారుస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆసుపత్రి లోని ట్రామా ఐ సి యు ను ఆయన పరిశీలించారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం కొత్తగా వచ్చిందని అన్నారు. ట్రామా ఐ సి యు వార్డులో నాలుగైదు పడకలు ఉన్నాయని వాటి స్థానం లో పది పడకల తో ఉన్న సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి కి ఇవ్వాలని నిర్ణయించినట్లు అయన చెప్పారు. ఈ విభాగానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అండ్ కోటి వెంకటేశ్వర రావు పర్యవేక్షణ లో రోగులకు సేవలు అందిస్తారని అయన చెప్పారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డుకు అవసరమైన సదుపాయాలని కల్పించాలని సిబ్బందికి అయన ఆదేశించారు. ఈ ఆసుపత్రి చరిత్రలో ఈ విభాగం రాలేదని కొత్తగా ఈ విభాగం రావడం వల్ల రోగులకు ఎంతో సేవలు అందించేందుకు అవకాశం వచ్చినదని అయన చెప్పారు.

రానున్న రోజుల్లో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డు కు 40 పడకలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలనీ నిర్ణయించామని అయన చెప్పారు. లివర్ గ్యాస్ట్రో ఎంటరాలజి ఆపరేషన్లు కూడా త్వరలో చేయనున్నట్లు ఆయన వివరించారు. క్లిష్టమైన ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని అయన వివరించారు. సివిల్ సర్జ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ కోటి వెంకటేశ్వరావు, , నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆశ రోజని, గంగమ్మ లు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విజయమే లక్ష్యంగా ఉండాలి

ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ వడ్లమాని రవి

ప్రజాశక్తి మంగళగిరి

ఉద్యోగాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందే అభ్యర్థులందరూ అనుకున్నది సాధించాలనే ఏకైక లక్ష్యమే ధ్యేయంగా ఉండాలని ప్రముఖ రొటేరియన్, చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ వడ్లమాని రవి అన్నారు. బుధవారం ఉదయం పెదకాకాని మండలం, వేనీగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య పురంలో కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగాల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అధ్యక్షత వహించారు. డాక్టర్ వడ్లమాని రవి ప్రసంగాన్ని కొనసాగిస్తూ మన ఉనికి కన్నా మనం ఏ స్థాయికి చేరామన్నదే ముఖ్యమన్నారు. మదర్ థేరిసా వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సభలో పాల్గొన్న కౌండిన్య ఐఏఎస్ అకాడమీ అకాడమిక్ డీన్, కమర్షియల్ ట్యాక్స్ విశ్రాంత జాయింట్ కమిషనర్ వై .సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ముందు జ్ఞానం పొందే పరిస్థితులను ఏర్పరచుకొని ఆ జ్ఞానాన్ని నైపుణ్యతగా మార్చుకొని, సానుకూల దృక్పథంతో ప్రణాళిక బద్ధంగా శ్రమించిన వారే విజయ శిఖరాలను చేరతారన్నారు. టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి సదుపాయాలు గతంలో లేవని, అయినా కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించామన్నారు. అయితే ఇప్పటి వారికి కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ,కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వంటి సంస్థలు ఆర్థికపరంగా ,శిక్షణా పరంగా ఎంతో సహాయ సహకారాలు అందించటం అభినందనీయమన్నారు. సభలో న్యాయమూర్తి దాసరి బాలకృష్ణ, అధ్యాపకులు కోటేశ్వరరావు, అమర్నాథ్, అరుణ కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. తొలుత కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాకా రాంగోపాల్ గౌడ్ అతిథులను వేదిక మీద ఆహ్వానించారు.

మాట్లాడుతున్న డాక్టర్ వడ్లమాని రవి

ధూళిపాళ్లకు దక్కని మంత్రి పదవి

పొన్నూరు నియోజకవర్గ టిడిపి శ్రేణుల్లో నిరుత్సాహం

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు సీనియర్ టిడిపి నేత , ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు మంత్రి పదవి చేజారిపోయింది. నూతనంగా ఏర్పడే చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో తొలి జాబితాలో మంత్రి పదవి వరించే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో ఊహాగానాలు జోరుగా సాగాయి. అయితే నరేంద్ర కుమార్‌కు మంత్రి పదవి కచ్చితంగా లభిస్తుందని పొన్నూరు నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఆశించారు. మంత్రి పదవి దక్కకపోవడంతో నిరుత్సాహంలో ఉన్నారు. 1994 నుండి 2014 వరకు ఐదు సార్లు వరుసగా పొన్నూరు శాసనసభ్యునిగా ధూళిపాళ్ల ఎన్నికయ్యారు. అప్పట్లోనే నరేంద్ర కుమార్ మంత్రి పదవి లభిస్తుందని టిడిపి కార్యకర్తలు కొండంత ఆశపడ్డారు. అయితే 2024 లో కుల, పొత్తు సమీకరణలతో ఆయన వాకిట ముందుకు వచ్చిన మంత్రి పదవి చేజారి పోయింది. 2019లో స్వల్ప మెజార్టీ 1012 ఓట్లతో ఓటమి చెందారు. ఆరోసారి 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి 32,915 ఓట్ల మెజార్టీతో విజయ ఢంకా మోగించారు. 1983, 1985 లో వరుసగా రెండుసార్లు శాసనసభ్యునిగా విజయం సాధించిన ధూళిపాళ్ల వీరయ్య చౌదరి, ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1994లో దివంగతులైన సంఘం డైరీ చైర్మన్, మాజీ రెవెన్యూ శాఖ మంత్రి వీరయ్య చౌదరి రాజకీయ వారసునిగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఆయన రాజకీయ ఆరంగేట్రం చేశారు. 1994 జరిగిన ఎన్నికల్లో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎన్నికై తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. నరేంద్ర కుమార్ తండ్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరికి వరించిన రెవెన్యూ శాఖ మంత్రి పదవి లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశించారు. అయితే ఇందుకు భిన్నంగా జరగటంతో టీడీపీ శ్రేణులు నిరాశ చెందారు.

ప్రజా సమస్యలపై పోరాటం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలోని అనేక ప్రజా సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నియోజకవర్గంలో పాదయాత్ర చేసి పోరాటం సాగించారు. జగన్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి నిలువరిస్తున్నారని అక్కసుతో సంఘం డైరీ వ్యవహారంపై అసెంబ్లీలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అనేక ఆరోపణలు, విమర్శలు సంధించారు. దీనిపై జగన్ ప్రభుత్వం అప్పట్లో సంఘం డైరీలో సోదాలు నిర్వహించి డైరీ రికార్డులు స్వాధీనం చేసుకుని, సంఘం డైరీ చైర్మన్ నరేంద్ర కుమార్ పై కేసులు బనాయించి అరెస్టు చేశారు. సంఘం డైరీని ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని అప్పటి తెనాలి సబ్ కలెక్టర్‌ను ప్రభుత్వం నియమించి, సంగం డైరీ పాలకవర్గాన్ని సైతం భయభ్రాంతులకు చేసింది. అక్రమ కేసులు బనాయించారు. అయినప్పటికీ జగన్ ప్రభుత్వంకు ఎదురుగా నిలిచి ప్రజా సమస్యలపై గళం విప్పి నరేంద్రకుమార్ తనదైన ముద్ర వేసుకున్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ధీటుగా నిలిచిన నరేంద్ర కుమార్ కు మంత్రి పదవి దక్కుతుందని ఆశించిన టిడిపి కార్యకర్తలకు చివరికి నిరుత్సాహం కలిగింది.

చెత్త పన్ను, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి : అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం ఇళ్ల నుండి సేకరించే చెత్తకు కూడా పన్ను వేసిందని, ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపిందని ఈవిధానాల పట్ల ప్రజల్లో తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తమయి తమ కోపాన్ని ఓట్ల రూపంలో తెలియజేశారని ఈవిషయాన్ని గుర్తించి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం వెంటనే ఈ రెండు భారాల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఇంటి పన్ను వసూళ్లతో పాటు, లైబ్రరీ సెస్సు, డ్రైనేజీ పన్ను, చెత్తపన్ను అన్నీ కలిపి ఉంటాయని ఈ పద్ధతి ఎప్పటినుండో కొనసాగుతున్నా కొత్తగా చెత్త పన్ను కట్టి తీరాల్సిందేనని అధికారులు ఒత్తిడి తెచ్చి వసూలు చేశారన్నారు. ప్రజలు, ప్రజాసంఘాల నిరసనలను పట్టించుకోలేదని ఎన్నికలు జరిగే వరకు ఈ చెత్త పన్ను వసూలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఎప్పుడో ఐదేళ్ల క్రితం వినియోగించిన విద్యుత్‌కు బకాయి ఉందంటూ విద్యుత్ వినియోగదారుడు ఉపయోగించిన దానికంటే రెండు నుంచి మూడు రెట్లు అదనంగా వసూలు చేశారని, ఇంధనం సర్‌చార్జి, సర్దుబాటు, డిస్కం చార్జీలంటూ ముద్దు పేర్లు పెట్టి మరీ వసూలు చేశారని అన్నారు. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చినా పట్టించుకోలేదని ఇప్పటికీ వినియోగదారులు ఉపయోగించిన దాని కంటే అదనంగా బిల్లు చెల్లిస్తూనే ఉన్నారన్నారు. పేద, మధ్యతరగతి వాసులు సమయం వచ్చినప్పుడు తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చుతామని వేచి ఉండి, ఎన్నికల్లో ప్రభుత్వాన్ని మార్చుకున్నారని, కావున నూతన ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రెండు చార్జీల భారాన్ని తొలగించాలని కోరారు.

శేకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఆర్‌ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ తదితరులు

బాలలను పనిలో పెట్టుకుంటే జరిమానా, జైలు శిక్ష

శేకూరులో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంలో అధికారులు

ప్రజాశక్తి చేబ్రోలు

బాలకార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేయాలని, దానికి అందరూ బాధ్యత తీసుకోవాలని సిఆర్‌ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి వెంకయ్య తెలిపారు. బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని చేబ్రోలు మండలం శేకూరులో నిర్వహించారు. ఈసందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతు 14 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలలను పనులో పెట్టుకుంటే నేరమని, అవిధంగా చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 సంవత్సరాల మధ్య ఉన్న బాలలను ప్రమాదకరమైన సంస్థలలో మరియు ప్రమాద కరమైన ప్రదేశాలలో నియమించుట నిషేధించబడిందని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే జైలు శిక్ష లేదా జరిమానా విధించబడుతుందని అన్నారు. బాల కార్మికులను గుర్తిస్తే టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్- 1098 లేదా 1800 102 7222 కు ఫోన్ చేసి తెలియచేయాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ బి. ప్రశాంతి మాట్లాడుతూ బాలలందరూ పాఠశాలలో ఉండి ప్రభుత్వా సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. పేదరికం, కుటుంబంపై ఆర్థిక ఒత్తిళ్లు, వలసలు, లింగ సమానత్వం లేకపోవడం మరియు బాల కార్మిక వ్యవస్థ వలన జరిగే అనర్థాల గురించి అవగాహన లేకపోవడం వలన బాల కార్మిక వ్యవస్థ ఎక్కువ అవుతుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ వలన బాలలపై శారీరక, మానసిక వేధింపులకు అలాగే బాలల అక్రమ రవాణాకు గురవుతున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. బాల కార్మిక రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల శ్యాంబాబు, మహిళా సంరక్షణ కార్యదర్శి జె. ఫణి ప్రవల్లిక, సచివాలయం సిబ్బంది ఓంకారమ్మ, విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రమాణస్వీకారం

ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రధాని మోడీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, లోకేష్ కుటుంబ సభ్యులు

సభకు హాజరైన ప్రజానీకం

ప్రమాణస్వీకారానికి హాజరైన హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ, తమిళనటుడు రజనీకాంత్ భార్య లత, చిరంజీవి

ప్రమాణస్వీకారానికి హాజరైన బాలకృష్ణ సతీమణి, కుమార్తెలు, మనువడు దేవాన్ష్

సభకు హాజరైన ప్రజానీకం


చంద్రబాబుబు నాయుడుకు పుష్పగుచ్ఛము అందజేస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పి

సభా వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు

వేదికపై ఆశీనులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరీ, జెపి నడ్డా, అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చిరంజీవి, పవన్‌కళ్యాణ్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్క్ మేధా టవర్స్ సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చంద్రబాబు నాయుడుచే ప్రమాణ స్వీకారం చేయించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కింజరపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ తదితర కేంద్ర మంత్రుల తోపాటు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సినీ నటులు చిరంజీవి, ప్రముఖ తమిళ సినీ నటులు రజనీకాంత్, సినీ నటులు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, రామ్‌చరణ్, నాగబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులుగా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి.

ఆలింగనం చేసుకుంటున్న
పవన్‌కళ్యాణ్, నారా లోకేష్